కథ

# గుండెకింద నవ్వు

◆ సాహితీ చైతన్య ◆

**వసంతం వచ్చిందనటానికి చిహ్నంగా కుహూ... కుహూ... అంటూ గుబురు కొమ్మల్లోంచి కోయిలలు కంఠస్వరాలు చెవులకింపుగా విన్పిస్తున్నాయి.**

ఏమీ తోచక ఏటిగట్టున సెలయేటి గలగలలు వింటూ కూర్చున్న నాకు యేటి అలలపై చేతులూపుతూ కన్పిస్తావు నువ్వు... నీ జ్ఞాపకాల దొంతరలు మదిని తొలిచేస్తుంటే గుండె పట్టుకుని కూలబడిపోతాను.

ఇక్కడి ఏ చెట్టునడిగినా, ఏ వేమనడిగినా, ఏ పైరునడిగినా, ఏ యేటి అలనడిగినా మన మధుర స్నేహం గురించి ఆగకుండా అప్పచెప్పుతాయి.

ఏ తోటలో చూసినా, ఏ పార్కులో చూసినా అన్యోన్యంగా అల్లుకుపోయి తిరిగే మనల్ని, కొందరు ప్రేమజంటగా వర్ణిస్తే అది విని నువ్వన్నావ్.

"ప్రేమ నిజంగా గొప్పదా??"

అవునని నేనంటే.

'కాదు' త్యాగమిచ్చిన ప్రేమే గొప్పదని నువ్వు మొరాయించావు.

ఆకాశం నుండి దోసిల్లతో వెదజల్లినట్లు వెన్నెలంతా తెల్లటి తివాచీలా పరచుకున్న సమయంలో కలం పట్టుకుని ఏదో ఆలోచిస్తున్న నావైపు అదో మాదిరిగా చూస్తూ మన్మధ బాణాన్ని హృదయానికి సూటిగా గురిపెట్టి అడుగుతున్నట్లు... "నన్ను పెళ్ళి చేసుకుంటావా?" నిర్మొహమాటంగా అంటున్న నీవు.

నాకప్పుడెలా కన్పించావో తెలుసా!

నాన్నా! నాకో ముద్దిస్తావా!! అంటున్న పసిపాపలా.

నీ అందమైన ఒడిలో తలపెట్టుకుని నిద్రిస్తూ...

నేస్తం! ఇలా నీ ఒడిలో తలపెట్టుకుని నిద్రిస్తే ఎన్ని యుగాలైనా మెలకువరాదు అంటున్న నా వైపు చిలిపిగా చూస్తూ.

అబ్బా... ఆశ అబ్బాయిగారికి అంటూ నా చెంపపై నీ చేతులతో సుతారంగా రాస్తున్న నిన్ను చూసి.

'నిజం నేస్తం! ప్రియురాలి సన్నిధిలో తలదాచుకుంటే పెనుతుఫాను సైతం పారిపోతుంది.'

◆ ◆ ◆

**రేపు నేను మొదటిసారిగా శ్వాసపిల్చిన రోజు నాకేమిస్తావ్ అని నువ్వంటే....**

◆ ◆ ◆

ఏమిటే అర్ధంకాని కవిత్వం... అంటూ నా మొహంలోకి చూస్తూ నవ్వుతున్నప్పుడు నీ ముంగురుల నుండి వచ్చే పరిమళ సుగంధపు సువాసన ను ఇప్పటికీ మరువలేను.

రేపు నేను మొదటిసారిగా శ్వాసపీల్చిన రోజు నాకేమిస్తావ్ అని నువ్వంటే.

కొన్ని క్షణాలు మౌనం... అర్ధం కాక తలబరుక్కుంటుంటే నువ్వన్నావ్ 'ఒట్టి బుద్ధావతారంవి ఎలా బయటికొచ్చావ్?' అప్పటికీ అర్ధం కావి నేను ఆలోచిస్తుంటే.

అయ్యో... ఇదీ అర్ధం కాలేదా... హుస్సేన్ సాగర్ నుండి ఎప్పుడు బయటపడ్డావ్ అంటూ లేడిలా పరుగులు పెడుతుంటే నీ వెనుక నేనూ పరుగు పెట్టేవాడిని.

పరుగెత్తి... పరుగెత్తి ఆయాసంతో రొప్పుతూ.

"మంచు ముత్యం జారి పుష్పకౌగిలిలో ఒరిగినట్లు నా కౌగిలిలో ఒదిగిపోయే దానివి!"

ఆలస్యంగా అర్ధం చేసుకున్న నేను.

ఓ పాపలాలి... అంటూ రాగం తీస్తుంటే.

పారిపోతాను జారి... అంటూ పగలబడి నవ్వే దానివి.

★ ★ ★

మరునాటి ఉదయం...

నా గదిలో ఒంటరిగా కూర్చుని 'మహాప్రస్థానం' తిరగేస్తుంటే... ఏడుపు గొంతుతో పసిపాప

కంఠస్వరం వినిపించి దిగ్గున వెనుదిరిగి చూసాను.

మల్లెపువ్వులా నవ్వుతూ నిల్చుని ఉన్నావు నీవు.

నీవు చరుమకొని, టేబుల్ పై పెట్టి ఉన్న పాకెట్ ను చేతిలో పెట్టాను. పాకెట్లో అందంగా పాలరాతిపై చెక్కిన 'తాజ్ మహల్' అనురాగానికీ, ప్రేమకూ చిహ్నంలా...

తనివితీరా తాజ్ మహల్ ను ముద్దుపెట్టుకున్నావు.

తాజ్ ను చూస్తూ...

"ప్రేమయందలి కరుణ కోమలత ఇచ్చోట
పుష్పించి పొంపైన పుష్ప పుంజంబులో
చక్కని ప్రశాంత పాషాణ రూపమ్ములో!!"

ఎంత హృద్యంగా చెప్పాడు రవీంద్రుడు అనేనంటే...

నువ్వన్నావ్ మరింత భావుకత్వంగా—

"తాజ్ మహల్ కు రాళ్లెత్తిన కూలీలెవ్వరని"

మహాకవి ఈ ప్రశ్నడిగి యాభై ఏండ్ల పైనయి నా సమాధానం లేదు. నేనేం చెప్పమంటావ్.

ధ్య కెళ్లి చూపిస్తూ... మానని గాయంలా మనకెల్లే చూస్తుంది పాపం సాయం వేద్దాంరా అన్నావ్.

అలల కెరటాల్ని ఆసక్తిగా చూస్తున్న నన్ను చూసి.

మంత్రముగ్ధున్ని చేస్తుంటే... నువ్వనేదానివి ఇదంతా నీ స్నేహం వల్లే నేర్చుకుందని. నీ జ్ఞాపకాల సుమసౌరభాల మీద నా ఆలోచనా తరంగాల్ని పెట్టి... ఎన్ని ప్రేమ కవితల్ని అలంకరించమంటావు నేస్తం.

అలా ఎక్స్ పెక్ట్ చేసి చెప్పావంతే అన్నాను.



ఆ రోజు ఉదయం.

నీవు చెప్పిన వార్త విని.

'కాలిపోతున్న శవంలా...

దహనమౌతున్న మైనంలా...

కుళ్ళిపోతున్న మానవ దేహంలా...

మాకు ట్రాన్స్ఫర్ అయ్యింది. ఈ రోజు సాయంత్రమే వెళ్ళిపోతున్నాము అన్న నీ మాట... నా హృది ఫలకంలో స్కడ్ క్షిపణిలా దూసుకుపోయి నా నవనాడులు తెగిపోతున్నంత బాధ.

నన్నెవరో అమాంతంగా ఎత్తుకెళ్ళి భయంకర కీకారణ్యంలో ఒంటరిగా వదిలి వేసిన ఫీలింగ్.

నా కళ్ళు వర్షించడానికి సిద్ధమయిన శ్రావణమేఘాలైతే నువ్వు బాధపడుతూ...

మునుముందు జన్మల ప్రేమానుబంధం అంటూ నా భుజాల మీద చేతులేసి ఆప్యాయంగా నా నుదుటిని చుంబించి నీ యెదకు హత్తుకున్నావు ... ఆ మధురక్షణాల్ని ఎన్నటికీ మరువలేను.

పాషాణంలా నిలబడిన నా చేతుల్లో నీ ప్రేమ స్నేహానికి గుర్తుగా నేనభిమానించే రచయిత హక్స్లే వ్రాసిన 'Ends And Means' పుస్తకాన్ని పెడుతూ దానిపై రాశావు.

"అంతానికి అర్థం విషాదమైతే

నిశీధి పథంలో ఏ చోటి నుండో రాలిన అందమైన నక్షత్రంలా నా హృదిపథంలో ప్రేమాంకురానను నాటడానికొచ్చావనుకున్నాను. కాని... కర్కశ కాల పదఘట్టనలకు తలవొగ్గి తప్పుకుంటావనుకోలేదు.

"కాలమా గర్వించకు

నీ కాంతికి

మేము నీడలు కాదు

మా జీవితాలే

నిన్ను కాంతివంతం చేశాయి"

రష్యా రచయిత రసూల్ మాటలు కసిగా పెదాలపై పారాడుతున్నాయి.

"నీ స్మృతులతో నిండిన డైరీలు నా పాలిట డ్రాకులాలయ్యాయి.

నీతో కలిసి తిరిగిన ప్రదేశాలన్నీ నా కంటికి 'సబ్రా' శిబిరాలయ్యాయి" "Our Sweetest Songs are those that tell of Saddest thoughts" అన్న షెల్లీ మాట నిజమే మరి!!

చివరిసారిగా కన్నీటి వీడ్కోలుతో నువ్వు పలికిన పలుకులు ఇప్పటికీ నా చెవుల్లో మారుమ్రోగుతున్నాయి.

'నీ జ్ఞాపకాలే నా ప్రాణవాయువులు

నీ ఉత్తరాలే నన్ను బ్రతికించే సంజీవినులు!' ■